

ఎన్టీయార్ భరోసా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - కొత్తూరు : మండల కేంద్రం. కొత్తూరులో కొత్తగా మంజూరు అయిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లో ఫౌజ్ పెన్షన్స్‌ను వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్.రావపంపిణీ చేశారు. సమాజంలో ఏ ఆసరా లేని వృద్ధులు వితంతువులు దివ్యాంగులకు నెలకు 4.వేల రూపాయలు ఇచ్చి టీడీపీ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది అని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు, కోయిలాపు సంజీవరావు, ఎంపిటిసి చీకటి వీర్రాజు, చల్ల ధర్మారావు, మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పంచాయతీ అధికారులు పాల్గొనడం జరిగింది.

మీటర్ రీడర్లకు ఎస్. క్రో. ఎకౌంటు ద్వారానే జీతాలు చెల్లించాలి

పలాస డివిజన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి చాపర వేణుగోపాల్

విశాలాంధ్ర - పలాస : విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మీటర్ రీడర్లకు ఎస్. క్రో ఎకౌంటు ద్వారానే జీతాలు చెల్లించాలని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని పలాస డివిజన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి చాపర వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం పలాస వేదిక కళ్యాణ మండపంలో జిల్లా మీటర్ రీడర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో సుమారుగా 4500 మంది రీడర్లు ఎస్పిడీసీఎల్, సీపీడీసీఎల్,ఈపీడీసీఎల్, సంస్థలను నమ్ముకొని సుమారు 20 సంవత్సరముల నుండి పనిచేస్తున్నారని, వీరందరికీ ఎస్ క్రో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కుదించిన పని దినాలను పెంచాలని, 10 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాల నేపథ్యంలో యాజమాన్యం కొన్ని సమస్యల పరిష్కరానికి ముందుకు వచ్చినా అమలు చేయకపోవడం ఆందోళనకర విషయమని అన్నారు. మీటర్ రీడర్ల పైన కాంట్రాక్టర్లు ఒత్తిడి చేసి బిల్లింగ్ పదవ తేదీ నాటికి పూర్తి చేయాలని మీటర్ రీడర్ల కు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు రావడంతో మీటర్ రీడర్లు ఉపాధి పోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రధాని నరేంద్ర మోడీ బడా కార్పొరేట్ సంస్థ అయిన ఆదానికి అప్ప జెప్పడానికే విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఆడిచ్చినట్టు ఆడకుండా మీటర్ రీడర్స్ అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థకు ఆదాయాన్ని తీసుకొచ్చే మీటర్ రీడర్ల జీవితాలు అంధకారంలో ఉన్నాయని, కష్టపడిన శ్రమకు తగిన ఫలితం మీటర్ రీడర్లకు అంద కుండా కాంట్రాక్టర్లు దిగమింగుతున్నారని ఆరోపించారు. ఎస్. క్రో అకౌంట్ ఇవ్వకుండా ఏవేవో కుంటి షాకులు చెప్తున్నారని జిల్లాలో ఉన్న కాంట్రాక్టర్స్ పీస్ రేట్ సక్రమంగా ఇవ్వకుండా మీటర్ రీడర్స్ కు ఇబ్బంది గురిచేస్తున్నారని ఆరోపించారు. మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపిస్తామని, వేతనాలను ఎస్.క్రో అకౌంట్ ద్వారా నేరుగా ఇస్తామని, పని దినాలు 12 రోజులకు పెంచాలని యాజమాన్యానికి మరియు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీటర్ రీడర్స్ అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా బైపల్లి. ఓంకార్ , జిల్లా ప్రధాన కార్యదర్శిగా దూగాన భాస్కర రావును మరియు పలాస డివిజన్ అధ్యక్షులుగా జీరు ప్రేమ్ భూషణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శంఖు చంద్రశేఖర్‌లను ఎన్నుకున్నారు.

వైసీపీని బంగాళాఖాతంలో కలిపే రోజులు దగ్గర పడ్డాయి

రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్రంలో వై.ఎస్. ఆర్.సి.పి జెండాను పీకి, ఆ పార్టీని బంగాళాఖాతంలో కలిపే రోజులు దగ్గరపడ్డాయని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం మండలం తులసి పట గ్రామంలో ఫౌజ్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం తొలగించిన వితంతు పింఛన్లు మళ్లీ పునరుద్ధరించామని, వాటిని నేడు జరుగుతున్న పండగ వాతావరణంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1, 20 లక్షల పింఛన్లు గత ప్రభుత్వం తొలగించిందని, వాటిని మళ్లీ పునరుద్ధరించి రాష్ట్రంలో ఒకేరోజు లక్షా ,9 000 మందికి పంపిణీ చేసే ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఆయన స్పష్టం చేశారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నా మని, రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు శనివారం అన్నదాత సుఖీభవ 3,200 కోట్ల రూపాయలు తొలి విడతగా అందజేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం 2000, కేంద్ర ప్రభుత్వం 5000 రూపాయలు, చప్పున్న మొత్తం 7000 రూపాయలు రైతులు ఖాతా జామ చేయను న్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మేరకు సూపర్ సిక్స్ పథకాలను నూటికి నూరు శాతం అమలు చేసే కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంటుందని, ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని అచ్చనాయుడు హామీ ఇచ్చారు. అయితే బాబు షూరిటీ మోసం గ్యారంటీ అంటూ ఆలీ బాబా 40 దొంగలు గ్రామాల్లో తిరుగుతున్నారని వారికి ప్రజలే నిలదీసి బుద్ధి చెప్పాలన్నారు. ఆ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే ఆ నాయకులు ఆరాట పడుతున్నారని, అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుతోవ పట్టిస్తు న్నారని, వారికి పథకాలు అనుభవిస్తున్న లబ్ధిదారులు వారి అసత్య ప్రసంగాలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఐదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాదిలో చేసి చూపించామన్నారు. రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలతో పాటు, అన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టామని, అయితే ఇంకా అరకొర ఉన్న పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. ఐదేళ్లు గాలికి తిరిగి అభివృద్ధి అంటే ఏమిటో తెలియని ఆ పార్టీ నేతలు నేడు జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అభివృద్ధి అంటే ఏమిటో గ్రామాలే చెబుతాయని, ఎవరు నిర్మించిన రోడ్లు పై తిరుగుతున్నారో ఒకసారి మరణం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండకర్పీ, పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివం`ప్రసాద్, దేశం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు 7న వర్శిటీలో ప్రత్యేక ప్రతిభా పోటీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : శ్రీకాకుళం జిల్లా ఏర్పడి 75 వసంతాలు పూర్తి కావస్తున్న సందర్భంగా డిగ్రీ, పీజీ విద్యార్థులకు డా.బీఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన ప్రత్యేక ప్రతిభా పోటీ నిర్వహిస్తున్నట్లు వర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం. అనురాధ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా చరిత్ర, సంస్కృతి, స్వాతంత్ర్యోద్యమంలో జిల్లా వాసుల పాత్ర, జిల్లా ప్రగతిలో ముఖ్య ఘట్టాలు, జిల్లాలో జన్మించిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తదితర అంశాలు పై బహుళ ఐచ్ఛిక (మల్టీ అప్షన్) ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రానికి, ఈ పోటీలో భాగంగా విద్యార్థులు సమాధానాలు రాయాలని తెలియజేశారు. 7వ తేదీన, వర్శిటీలోని ఎ.పి.జె అబ్దుల్ కలామ్ న్యూబ్లాక్ మొదటి అంతస్తులోని జర్నలిజం విభాగంలో ఈ పోటీ జరుగుతుందన్నారు. వర్శిటీ పీజీ, యూజీ, ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు అనుబంధ కళాశాలలకు చెందిన డిగ్రీ విద్యార్థులు కూడా ఈ పోటీకు హాజరుకావచ్చునన్నారు. విద్యార్థి తమ కళాశాల లేదా విభాగం గుర్తింపు కార్డు, ఆధార్ కార్డులతో ఈ పోటీలో పాల్గొనాలని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు 83095 19615, 9440 440 966, 99496 32834 మొబైల్ నెంబర్లకు సంప్రదించవచ్చునని సూచించారు.

10న బరంపురంలో మహారణ సంఘం విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర - పలాస : ఒడిస్సా గంజాం, గజపతి జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లాలో గల మహారణ కుల సంఘం విస్తృత స్థాయి సమావేశం బరంపురం టాటా బెంజి జంక్షన్ వద్ద గల గణేష్ మండ పంలో నిర్వహిస్తున్నట్లు 14 తాలూకల మహారణ సంఘం కార్యదర్శి సింహాచల మహారణ తెలిపారు. శుక్రవారం పలాస అయ్యప్ప స్వామి గుడి వద్ద తర్లా తాలూకా మహారణ కుల సంఘం సభ్యులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మైనార్టీగా ఉన్న మహారణ కుల సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాలో కొన్ని ప్రాంతాల్లోనే మహారణలు పరిమితమయ్యారని కులవృత్తి వడ్రంగి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ఎదుగు బొదుగు లేని బ్రతుకులతో కాలం వెలదీస్తున్నారన్నారు. తమ సమస్యలు పరిష్కారానికి సంఘటితంగా పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవుల్లో మహారణ, బాలకృష్ణ మహారణ, గౌరాంగ్ మహారణ, కృష్ణచంద్ర మహారణ, మిట్టు మహారణ, సుశాంత్ మహారణ, శ్రీను మహారణ, ప్రసాద్ మహారణ, ధనేశ్వర మహరణ, రాజేంద్ర మహారణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగానికి ఎంపికైన సన్యాసినాయుడు

విశాలాంధ్ర - రణస్థలం : తాజాగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాల్లో రణస్థలం మండలం వల్లభ రావుపేట గ్రామానికి చెందిన వాయిలపల్లి సన్యాసి నాయుడు శ్రీకాకుళం జిల్లాలో 2వ స్థానం సాధించారు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు ప్రభుత్వ ఉద్యోగం రావడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలి

లయన్.డా.ఎం.కె.మిశ్రో

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు (దివ్యాంగ పిల్లలు) ను గుర్తించి పాఠశాల రికార్డుల్లో నమోదు చేయుటకు మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఇన్క్లూజ్వ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ బాధ్యత తీసుకోవాలని వీరికి పాఠశాల ఉపాధ్యాయులు కూడా సహకరించాలని జిల్లా దివ్యాంగ అభివృద్ధి సలహా కమిటీ జిల్లా సభ్యులు(ప్రభుత్వ)దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు సక్షం జిల్లా కన్వీనర్ లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్ గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధిసీఫ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి లయన్.డా.ఎం.కె.మిశ్రో పత్రిక ప్రకటన ద్వారా కోరారు.దీని ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు కు నిధులు పోస్టులు ఇతరత్రా సౌకర్యాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా లభిస్తుందని ఆయన తెలిపారు.

హామీలు నెరవేర్చే సత్తా చంద్రబాబుకే ఉంది

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఇచ్చిన హామీలు నెరవేర్చే సత్త రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉందని హరిచంద్రపురం మాజీ సర్పంచ్ జైరామ్, మాజీ ఎంపీటీసీ ప్రతినిధి హనుమంత అప్పలరాజు అన్నారు. శుక్రవారం మండలం హరిచంద్ర పురం పంచాయతీలో ఫౌజ్ పింఛన్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. అయితే కొంతమంది వైకాపా నేతలు కల్లబొల్లి కబుర్లు చెప్పుకుంటూ గ్రామాలకు వస్తున్నారని అవేవీ నమోదు అన్నారు. 2000 పెన్షన్ 3000 చేసేందుకు గత ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందని, ఇప్పుడు టోటల్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఏడాదిలో ఎలా పూర్తి చేస్తుందో చెప్పా లన్నారు. ఏడాదిన్నరలో ఇచ్చిన హామీల్లో తల్లికి వందనం, 4000 పింఛన్, గ్యాస్ సిలిండర్, నేడు అన్నదాత సుఖీభవ, రేపు మహిళలకు ఉచిత బస్సు పథకం వంటివి అమలు చేస్తూ వస్తున్నారని వీటితో పాటుగా అనేక అభివృద్ధి పనులు గ్రామాల్లో జరుగుతున్నాయి అన్నారు. గడచిన ఐదేళ్లలో రైన్లు పారిశుధ్యం వీధిలైట్లు వంటి కనీస సౌకర్యాలు కూడా చేయలేని ఆ ప్రభుత్వ నేతలు నేడు ప్రజల మధ్యకి ఎలా రాగలుగుతున్నారు అర్థం కావడం లేదని ఇటువంటి వారికి ప్రజలే తీయాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పూడి గజపతిరావు , కోట నాగేశ్వరరావు, ఉప్పాడ శ్యామల రావు, కోట అప్పన్న, తదితరులు ఉన్నారు. అలాగే కిష్టపురంలో బాడన చిన్నారావు, పి ముత్తిరాజు ఆధ్వర్యంలో, పంచాయతీ రామయ్యపేటలో గంగు సుదర్శన ఆధ్వర్యంలో, రేగులపాడు పంచాయతీలో పల్లి రాంబాబు, ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

పలాస ఏపీఎన్జీవోస్ హోంను పూర్తి చేయాలి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు వినతి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దారిలో గల ఏపీ ఎన్జీవోస్ హెూమ్ భవనం అసంపూర్ణంగా ఉందని నిధులు లేక నిర్మాణం జరగలేదని నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని పలాస ఏపీ ఎన్జీవోస్ సంఘం అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పలాస టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శిరీష కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎన్జీవో సంఘ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు కాక అసంపూర్తిగానే ఉండిపోయిందని ఇప్పటికైనా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పందిస్తు సాధ్యసాద్యాలు పరిశీలించి నిధులు విడుదలకు ప్రయత్నం చేస్తామని తెలియజేశారని బోనెల గోపాల్ తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో పలాస ఏపీఎన్జీవోస్ ఉపాధ్యక్షులు పొట్నూరు. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ డ్రైనేజీ కోసం వినతి : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో మాస్టర్ డ్రైనేజీ నిర్మించాలని కాలనీవాసులు కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే గౌతు శిరీష కు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువల వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో సూది కొండ కాలనీ, రోటరీ నగర్ పై భాగం నుండి అటవీ శాఖ కార్యాలయం, ఎంపిడివో కార్యాలయం మరియు శ్రీనివాస్ నగర్ కాలనీ ముంపు గురి అవుతుండడంతో జన నివాసంలో గల బోర్లు పాడైపోతున్నాయని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే శిరీష స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్ ద్వారా ఎస్టిమేషన్ వేయించి డ్రైయిన్ పనులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యవ్వారి.మోహన్ రావు పలాస ఏపీ ఎన్జీవో అధ్యక్షులు బోనేల గోపాల్, రమణమూర్తి నాయుడు, కణితి ఈశ్వరరావు, మోస హరినాథ్, పాతక్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి అందరి సహకారం అవసరం

ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : అందరి సహకారంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని స్థానిక ఎన్జీవో హెూమ్ లో శుక్రవారం ప్రజాశక్తి 45 వార్షికోత్సవ సందర్భంగా జిల్లా సమగ్ర అభివృద్ధి- అవకాశాలు అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లా నుంచి వలసలు లేకుండా పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. మూలపేట పోర్ట్ భోగాపురం విమానాశ్రయం పలాసలో కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణం పూర్తయితే జిల్లా రూపురేఖలే మారుతాయి అని అన్నారు. మత్స్యకాల్లో వలసల నివారణకు మినీ జెట్టి ఫిష్ లాండింగ్ సెంటర్ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామని చెప్పారు. గోవా షిప్ యార్డ్ సహకారంతో గార మండలం తోనంగి షిప్ బ్రేకింగ్ యూనిట్ నెలకొలిపే ప్రతిపాదన ఉందన్నారు. జిల్లాలో టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం వాటిని పరిశీలిస్తోంది అని చెప్పారు. 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రిక ఉద్యోగులకు సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు సిపిఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు మాట్లాడుతూ జిల్లాలో నదీ జలాలను సద్వినియోగం చేసుకుంటే సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయకపోవడంతో సముద్రంలో కలిసిపోతున్నాయన్నారు. అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు భూములు కట్టే ప్రయత్నాలను మానుకోవాలి అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ జిల్లా ఆవిర్భవించి 75 ఏళ్ల అవుతున్న ఇప్పటికీ వలసలు నివారణకు పాలకులు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలం అయ్యారు అన్నారు. జిల్లాలో ఎన్నో వనరులు ఉన్నా వాటిని ఉపయోగించుకోవటంలో విఫలం అవుతున్నారు అన్నారు. జిల్లాలో వలసలు నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వామపక్ష భావజాలంతోతో పనిచేసే పత్రికలు నిత్యం ప్రజా సమస్యల మీద పోరాడు తాయని, వామపక్షాల ప్రాతినిధ్యం చట్ట సభల్లో ఉన్నప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. వామపక్షాల పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు హనుమంతు సాయిరాం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాశక్తి పత్రిక వంతు కృషి చేస్తోందన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, ప్రజాశక్తి మేనేజర్ టీ.కామినాయుడు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వైసిపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు శంకర్రావు, డిసిసి ఉపాధ్యక్షురాలు ఈశ్వరి, జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, హారిక ప్రసాద్,వరద వెంకట ఆనంద్, మెట్ట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఉద్యోగాలకు ఎంపికైన సంతబొమ్మాళి మండలం వాసులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శుక్రవారం విడుదల చేసిన ఫలితాలులో, సంతబొమ్మాళి మండలం లో (ముగ్గురు) ఒక యువతి, ఇద్దరు యువకులు పోలీసు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సంతబొమ్మాలి మండలం లింగుడు పంచాయతీ ఎం. సున్నపల్లి గ్రామానికి చెందిన తై. యోగేశ్వరి సివిల్ కానిస్టేబుల్ కు ఎంపికయ్యారు. అలాగే ఆకాశలక్కవరం పంచాయతీ సీరపువానిపేట గ్రామానికి చెందిన నిద్రభంగి గోపాల్, పోలీస్ ఉద్యోగానికి అర్హత సాధించారు. నౌపడ పంచాయితీ పాలవనిపేట గ్రామానికి చెందిన గిన్ని డిల్లేశ్వరరావు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. మీరు ఉద్యోగాలు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు ఆసరా

ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు ఆసరా దొరుకు తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రామయ్య పుట్టుగలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలో మంజూరైన వితంతు ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన నుంచి ఇప్పటి వరకు వితంతువులకు ఫించన్లు అందించలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 2019 నుంచి ఫించన్ల కోసం ఎదురు చూస్తున్న వితంతువులందరికీ ఫించన్లు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వందేనని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇంచార్జ్ దాసరి రాజు, టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, ఏఎంసి అధ్యక్షుడు మణిచంద్ర ప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షుడు బాసుదేవ్ ప్రధాన్, మాజీ జడ్పిటిసి బి రమేష్, సంతోష్ కుమార్ పట్నాయక్ , బాసుదేవ్ రౌలో, భీమా రౌలో, నాలుగు మండలాల ఎంపీడీవోలు, మున్సిపాల్ కమీషనర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గురుకులంలో ఖాళీలు

విశాలాంధ్ర - నందిగాం : స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల / కళాశాలలో 6, 7, 8, 9వ తరగతుల్లోను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలోను ఎస్సీ కేటగిరిలో ప్రవేశించేందుకు ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపాల్ మంజుల ఓ ప్రకటనలో తెలిపారు. వివ రాలకు పాఠశాల/ కళాశాలను సంప్రదించాలని సూచించారు.

భక్తి పారవశ్యంతో శ్రావణమాసం పూజలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : భక్తి పారవశ్యంతో శ్రావణ శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి ఆలయంలో ఆలయ అర్చకులు భాస్కర శర్మ నేతృత్వంలో వరలక్ష్మి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని శ్రావణ శుక్రవారంతో జరిగిన ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుంకుమ పూజలు అష్టోత్తర శతకాలతో మహిళలు ఉపవాస దీక్షలు చేశారు. తమ్మినేని గీత విద్యాసాగర్ లు మహిళలకు పూజా సామాగ్రిని ప్రసాదాలను అందించారు.

ఘనంగా సీహెచ్ఓ పదవీవిరమణ

విశాలాంధ్ర - హిరమండలం : మండల కేంద్రం హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి పని చేస్తున్న తెంబూరు రామారావు పదవి విరమణ కార్యక్రమం గురువారం పీహెచ్‌సి సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో వైద్యా ధికారులు డా. ఫరూక్ హుస్సేన్, డా పీ సాయి కుమార్ లు మాట్లాడు చూ సి హెచ్ ఓ టి రామారావు 1992వ సంత్సరం నుండి వైద్య శాఖ లో హెల్త్ అసిస్టెంట్, హెల్త్ సూపర్వైజర్ గా ఎంపిహెచ్ఈఓగా వివిధహెూదాల్లో పిహెచ్‌సిల లో సేవలు అందించి, చివరగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది మార్చి 2025 లో మన హిరమండలం పిహెచ్సీ కి బదిలీ పై వచ్చారని కొనియాడారు. ఇక్కడ 5 నెలలు సి హెచ్ ఓ గా బాధ్యతలు నిర్వహించి 31/07/2025తేది న పదవి విరమణ పొందారు. సి హెచ్ ఓ.తెంబూరు రామారావు సమయపాలన కలిగి, అవిశ్రాంతంగా ఎన్నో గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు అందించి ఈ దినం రిటైర్ అయ్యారని, ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ పిహెచ్సీలో ఆయనకు ఘనంగా సన్మానించి, పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్ ఆదిలక్ష్మి, ఎఎన్ఎంలు సిబ్బంది, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ విధానంలో ఏపీ దేశానికే ఆదర్శం : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమ పెన్షన్ విధానం అమలు చేస్తున్నదని ఎస్.ఎం.ఈ, ఎన్నారై, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రునివలస గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్‌లతో కలిసి పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి కుటుంబం సుఖంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నెల నెలా పింఛన్లు అందిస్తూ ఎన్డీఏ ప్రభుత్వం గొప్ప సేవలందిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారమే ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో నెలకు సుమారు రూ.2,700 కోట్లు, సంవత్సరానికి రూ.33,000 కోట్లు ఖర్చు చేస్తోందని వివరించారు. దివ్యాంగుల ఆత్మగౌరవం కోసం రూ.6,000 పెన్షన్ ఇస్తున్నామన్నారు. ప్రజల బాధలు తెలుసుకునేందుకు ప్రతి నెలా మొదటి తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనాలన్నది సీఎం చంద్రబాబు సూచనగా తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్క్ ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని పరిశ్రమలలో ముందు వరుసలోకి తీసుకెళ్లాలన్నదే ముఖ్యమంత్రికి లక్ష్యమని అన్నారు.

- ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలన్నింటిని నేరవేర్చినట్టు మంత్రి స్పష్టం చేశారు. శనివారం నుంచి 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్టు వెల్లడించారు. అలాగే ఆగష్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానున్నదన్నారు. ఇప్పటికే పెన్షన్లు పెంచడం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యాయని చెప్పారు. "ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా, సమయానికి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి నిరూపించుకున్నాం" అని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, గ్రామస్తుల అభ్యర్థన మేరకు చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మంచినీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ పర్యావరణ పరిశుభ్రతకూ ప్రజల సహకారం అవసరమన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయడంతో ఉపాధి హామీ పనులు తాత్కాలికంగా నిలిచినప్పటికీ, రూ.40 లక్షల చొప్పున రెండు రోడ్లకు రూ.80 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. కాలువ పనులు త్వరలోనే పూర్తవుతాయని పేర్కొన్నారు. అర్హులై పెన్షన్ పొందని వారు ఎవరైనా ఉన్నా వారికి త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ పీఓగా విద్య బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో ఐసీడీఎస్ నూతన పీఓగా ఎస్. విద్య బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లాలో గ్రేడ్-1 సూపర్ వైజర్గా ఉన్న ఆమె ఉద్యోగోన్నతిపై టెక్కలి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణిగా నూతనంగా నియమితులయ్యారు. ఈమెను టెక్కలి ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రాజెక్ట్ పరిధిలోని టెక్కలి, నందిగం మండలాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ఆమె పర్యవేక్షించనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెక్కలి, నందిగాం ప్రాజెక్టు పరిధిలో ఉన్న ప్రతి అంగన్వాడి కార్యకర్తలు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని, కేంద్రాలలో లబ్ధిదారులకు చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు.

వితంతువులకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - టెక్కలి : వితంతువులకు ఆర్థికంగా భరోసా కల్పించే విధంగా అడుగులు వేస్తూ కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని టిడిపి పార్టీ మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు అన్నారు. మేజర్ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నూతన వితంతు పింఛన్‌లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పీ4 కార్యక్రమం వల్ల పేదలకు తగిన న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తుందిని, కొత్తగా వితంతు పింఛన్‌లు పంపిణి చెయ్యడంలో టెక్కలి నియోజకవర్గ శాసన సభ్యులు మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అనుక్షణం కృషి చేస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వములో ఎవరికీ అన్యాయం జరగదని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్, మట్ట పురుషోత్తం, మామిడి రాము, దల్లి ప్రసాద్ రెడ్డి,ప్రఫుల్ల వరిడ, బెహర కాళీ, కృష్ణవేణి, సోదిముడి కిరణ్, పేర మురళి, మల్లిపెద్ది మధు, మామిడి నారాయణ, లైశెట్టి దుర్గారావు, కోరాడ రాంప్రసాద్, బొంగు రామకృష్ణ, మరియు నాయకులు పాల్గొన్నారు.

తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం : ఐసీడీఎస్ సీడీపీఓ విద్య

విశాలాంధ్ర - టెక్కలి : తల్లిపాలు శిశువుకు అమృత తుల్యమని, తల్లిపాలు అమృతం లాంటివని ఐసిడిఎస్ సీడిపిఓ ఎస్. విద్య తెలిపారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో శుక్రవారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా ప్రస్తుత వార్డులో ఉన్న బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు అమృతం లాంటివని, పిల్లలకు తప్పకుండా తల్లి పాలు ఇవ్వాలన్నారు. తల్లి పాలల్లో రోగనిరోధక శక్తి ఉంటుందని, పుట్టిన గంటలోపు బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని, ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటేనే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని, బిడ్డకు డబ్బా పాలు తాగించవద్దని సూచించారు. బిడ్డలకు పాలివ్వడంలో తల్లులు నిర్లక్ష్యం చేయవద్దని, ఎంత ఎక్కువ శాతం బిడ్డకు పాలు అందిస్తే అంత ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పుట్టిన వెంటనే ఆరు నెలల వరకు ఎలాంటి ఆహారం ఇవ్వకుండా, తల్లిపాలే పట్టించాలని బాలింతలకు వివరించారు. బిడ్డలపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, పౌష్టిక ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడిపిఓ ఉమామేశ్వరి, సూపర్వైజర్ సంధ్యారాణి, అంగన్వాడి కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం కొండిపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా విధులు చేపట్టి బదిలీపై వారి సొంత మండలాలకు వెళ్లిన ఉపాధ్యాయులు అశోక్, రవి లకు పాఠశాల హెచ్ఎం నర్తు సోమేశ్వర రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సనపల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయునికి బోధనలే గుర్తింపునిస్తాయని ఉత్తమ బోధనలు అందించిన ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బెలగాం కాంప్లెక్స్ చైర్మన్ ఈశ్వర్ ఆచారి,సిలగాం హెచ్ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు ఇంటెనుక పాపారావు, మొర్రి గోపి, కొర్రాయి రామారావు, త్రిలోచన బిసాయి, లక్ష్మణమూర్తి, శ్రీరామ్ బిసాయి, మురళి ప్రకాష్, ఆనింగి నాగేశ్వరరావు వివిధ పాఠశాల హెచ్ఎంలు, ఎస్ఎంసి చైర్మన్ పుష్ప, గ్రామస్తులు కూర్మారావు, మాధవరావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ మరియు డేటా సైన్స్ విభాగం అధ్యాపక బృందం డాక్టర్ నరేష్ తంగుడు సారథ్యంలో సిహెచ్ అనీల్ కుమార్, ఎవి ప్రభాకర్, ఎమ్‌డిఆర్ శివసంతోష్‌లు రచించిన పైథాన్ ప్రోగ్రామింగ్ అనే నూతన పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వర రావు శుక్రవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ రంగంలో అత్యధిక ప్రాధాన్యత సంతరించుకున్న ఈ పైథాన్ ప్రోగ్రామింగ్ తోపాటు పలు నూతన పరిశోధనలు చేసే విద్యార్థులకు, అధ్యాపకులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని వి.వి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పుస్తకావిష్కరణలో వీళ్ల కృషికి డైరెక్టర్ ప్రొఫెసర్ తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఎమ్ సిఎ విభాగాధిపతి డాక్టర్ ఎస్ విష్ణుమూర్తి మరియు బోధన, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పేదవాడికి ఆశాజ్యోతి ప్రధానమంత్రి జీవన జ్యోతి

బ్యాంక్ మేనేజర్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర - పోలాకి : మండల కేంద్రం పోలాకి గ్రామానికి చెందిన బైరి జయరాం ఆటో డ్రైవర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో సతీమణి బైరి ఈశ్వరమ్మకు ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమ యోజన పథకం క్రింద శుక్రవారం పోలాకి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కోటేశ్వరరావు ప్రజా ప్రతినిధుల మధ్య బాధితురాలు ఈశ్వరమ్మకు రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ మేరకు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ అనేకమంది నిరుపేదల కుటుంబాలకు ఆర్థిక స్తోమతి లేనటువంటి వ్యక్తులకు ఇటువంటి పథకాలు ఎంతో ప్రయోజనమని బ్రాంచ్ మేనేజర్ అన్నారు. ఈ పథకంలో చేరి భీమ చెల్లించినందున ఆయన మరణముతో కుటుంబం వీధిని పడకుండా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం ఆదుకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం. వెంకటప్పల నాయుడు స్థానిక సర్పంచ్ ప్రతినిధి మజ్జి లక్ష్మీనారాయణ ఎంపీటీసీ ప్రతినిధి తూలుగు అశోక్ తెంబూరు గౌర్నాయుడు పంచాయతీ సెక్రెటరీ చంద్రరావు వెలుగు సిబ్బంది దుర్గ పాల్గొన్నారు.

నిరుపేద మహిళలకు పింఛన్ అందజేత

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బెలగాం పంచాయతీకి చెందిన నిరుపేద మహిళలకు కాంతం రాజ్యలక్ష్మి, బొయిరి శెట్టి బృందావతిలకు కూటమి నాయకులు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ మణి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ జీవనోపాధికి ఎలాంటి ఆదరణ లేని నా అనే దక్షత లేని నిరుపేదలు అయిన రాజ్యలక్ష్మి, బృందావతిలకు 4 వేలు పింఛన్ అందజేసి ఆ కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలవడం గర్వంగా ఉందని అన్నారు. చంద్రబాబు సంక్షేమ పాలనకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సంతోష్ కుమార్ పట్నాయక్, బాసుదేవ్ రౌలో, మోహన రావు, నీలాద్రి, బొడ్డు చిన్న, రాఘవులు, రాముడు, ధర్మ, జగ్గారావు, సూరయ్య, మీనారావు పట్నాయక్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

జిల్లా ఎస్పీ కె.విమహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర - పలాస : ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వచ్చే ప్రజా ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి.కెవి మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ప్రజా పిర్యాదులు కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి. ఆదేశించారు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిసర ప్రాంత ప్రజలు సౌకర్యార్థం ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో, ప్రతి సోమవారం శ్రీకాకుళం ఎస్పీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలు అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఆయా పిర్యాదుల పై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని జిల్లా ఎస్.పి. కె.వి. మహేశ్వర రెడ్డి సూచించారు.

జెఆర్‌పురంలో పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : ఎన్టీఆర్ పింఛన్ భరోసా కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రణస్థలం మండల కేంద్రం జెఆర్ పురంలో వితంతవులకు నూతన పెన్షన్‌లను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చౌదరి అవినాష్, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము, డిజిఎం శ్రీనివాసరావు ఎండిఓ ఈశ్వరరావు, కుప్పశెట్టి లక్ష్మణరావు, నారాయణ శెట్టి శ్రీనివాసరావు, దన్నాన చిరంజీవి, దన్నాన మహేష్, దన్నాన లక్ష్మణరావు, జన సైనికురాలు స్వప్న జనసేన బలరాం, సుంకరి రమణ , గంగి హరి, మాతా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప స్వతంత్ర ఉద్యమకారుడు బాలగంగాధర్ తిలక్

విశాలాంధ్ర - కవిటి : బాలగంగాధర్ తిలక్ గొప్ప స్వతంత్ర ఉద్యమకారుడని ప్రిన్సిపల్ పండి బిందు మాధవి కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో గల శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో బాలగంగాధర్ తిలక్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ చిత్రపటానికి ప్రిన్సిపల్ బిందు మాధవి జ్యోతి వెలిగించగా ఏవో రాణి పూలమాలతో అలంకరించి నివాళులర్పించారు. అనంతరం బాలగంగాధర్ తిలక్ స్వతంత్ర పోరాటం బ్రిటిష్ వారికి గడగడలాడించిన అతని యొక్క ఆశయాలు చేసిన ఉద్యమాలు గూర్చి ఉపాధ్యాయుడు సంతోష్ విద్యా ర్థులకు తెలియజేశారు. లాల్, బాల్, పాల్, కమిటీలో ఇతను సభ్యులుగా ఉంటూ అనేక ఉద్యమాల్లో పాల్గొని బ్రిటిష్ వారికి ఎదిరించి మనకు స్వతంత్ర పోరాటంలో ముఖ్య వ్యక్తి అని తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్టూరులో సూపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర - కొత్తూరు : మండలంలో మెట్టూరు గ్రామా పంచాయతీ పరిధిలో "సూపరిపాలనలో తొలి అడుగున్ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి పాల్గొన్నారు ఏడాది గా టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ను ప్రజలకు ఆయన మరియు టీడీపీ టీమ్ వివరించారు కర పత్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బర్రిగోవిందరావు, బర్రి రాజశేఖర్, ధర్మారావు మాస్టర్, క్లస్టర్ ఇంచార్జ్ కుద్దిగాం గ్రామా సర్పంచ్ నెల్లి అచ్చుతారావు, ఎన్ కె పురం సర్పంచ్ కోప్పల రామకృష్ణ, త్రినాథరావు, ఉమా, పిండి అప్పన్న, పొర్ల గోవిందరావు, శాంతరావు, ప్రసాద్, తిరుపతి, సురేష్, యోగి, దేవదాసు, తవిటినాయుడు లతో పాటు ముఖ్య నాయకులు తదితరులున్నారు.

జలుమూరు : సారవకోట మండలం బుడితి క్లస్టర్ శిక్ష పరిధిలో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ నిర్వహించారు. సుమారు 140 మంది కుటుంబాలను కలిసి ఏడాది ఉమ్మడి కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చిందో ప్రజలే తెలుసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించిన కరపత్రాలను ప్రతి ఇంటింటా అందజేశారు. అదేవిధంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గత ప్రభుత్వాలు కంటే తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక పింఛన్ అధికంగా అదనంగా అందజేశారని అన్నారు. దివ్యాంగులకు రూ.6వేలు, సాధారణ పింఛన్లు రూ.3వేలు నుండి వేలు 4వేలుకి అందించిన ఘనత చంద్రబాబుదేనని ఆయన అన్నారు.

హామీలకు చంద్రబాబు ఎగనామమే..మోసానికి కేరాఫ్ అడ్రస్ కూటమి సర్కార్

విశాలాంధ్ర - పలాస : ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తయినా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని పలాస నియోజకవర్గం వైసీపీ నేతలు ధ్వజమెత్తారు. గురువారం పలాస మండలం చినంచల, పెదంచల గ్రామాలలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు ఆధ్వర్యంలో 'బాబు షూరిటీబిమోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, వైసిపి అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన, ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపారన్నారు. అలాగే వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన ఏడాదికే కుల, మత, పార్టీలుగా అతీతంగా ప్రతి ఒక్కరికి రోతు పథకాలు అందించాలని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో, పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పుడు అన్ని చేసేసేమని ఏమి పెండింగ్ లేవని చంద్రబాబు చెబుతూ ప్రజలను వంచించారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసిందని, ఖజానా ఖాళీ అయిందంటూ, కుంటి సాకులు చెబుతూ ప్రస్తుతం సంక్షేమ పథకాలు అమలు చేయలేమంటూ చేతులు ఎత్తి వేయడం కాక వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కూడా అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం ప్రజాస్వామ్యానికే తీరని కళంకం అన్నారు. జగనన్న రాజ్యం కోసం మళ్లీ జనం ఆసక్తి చూపుతున్నారని చెప్పడానికి జగనన్న ఏ ఊరు వెళ్లిన లక్షలాదిమంది ప్రజలు కూటమి పాలకులు ఎన్ని నిర్బంధాలు విధించిన గాని స్వచ్ఛందంగా తరలివస్తున్న తీరు చూస్తే .. భవిష్యత్తు ఏమిటో కూటమి పాలకులకు అర్థమయిపోయిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయమని ప్రజల తరపున కోరుతున్న వైయస్సార్సీపి నేతలు, కార్యకర్తలపై రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలనకు పాతవేసి చీకటి పాలన సాగిస్తుందని, అక్రమ అరెస్టులు, దౌర్జన్యకాండ లు సాగిస్తూ ప్రభుత్వం చేస్తున్న పాలనను ప్రజలు అసహ్యించు కుంటున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు మంచి పాలన అందించాలే గాని రాచరిక పాలనను ప్రజలు హర్షించరని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామంటూ ఇదిగో.. అదిగో అంటున్నారని, అలాగే త్రాగునీరు విషయంలో 700 కోట్ల వ్యయంతో నిర్మించిన వైయస్సార్ సుజల దార ప్రాజెక్టు దాదాపు పూర్తయినప్పటికీ, ఇంకా ప్రజలకు అందించడంలో. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సబబు కాదని ఆయన హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నంతకాలం ప్రజల తరఫున వైయస్ఆర్సీపీ ఏమాత్రం రాజీ లేకుండా ప్రజా పోరాటాలు చేస్తుందని బమ్మిడి దుర్యోధన రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలుదువ్వాడ రవి, పిన కాన ముకుంద, కంచరాన భాస్కర్, బమ్మిడి దివాకర్, పొట్నూరు జోగారావు, కవిటి ఉదయ్, మాధవరావు , గుండ మోహన్రావు పాల్గొన్నారు.

మత్స్యకార యువకుల ప్రతిభ

విశాలాంధ్ర - కవిటి : కానిస్టేబుల్ ఉద్యోగం ఎంపిక పరీక్షల్లో కవిటి మండలం ఇద్దివానిపాలెం నుంచి ఇద్దరు, బట్టివానిపాలెం నుంచి ఒకరు, కవిటి నుంచి ఒకరు ప్రతిభ చూపారు. ఇద్దివానిపాలెం నుంచి వంక ప్రకాష్, కర్రి. దిలీప్, బట్టివానిపాలెం నుంచి లక్ష్మణ్, కవిటి గ్రామానికి చెందిన జె సునీల్ ఎంపిక కావడంతో ఆ గ్రామాల్లో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వారు మత్స్యకారులు కావడంతో తండ్రులు సముద్రంలో వేటకు వెళ్లి తెచ్చిన మత్స్య సంపదను తల్లులు ఊరూర తిరిగి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. అలా వచ్చిన కొద్ది పాటి డబ్బులతో కుమారులను ప్రయోజకులు చేయాలని ఆశించారు. తల్లిదండ్రుల శ్రమను వృథా చేయకుండా ఆ యువకులు ఒకే లక్ష్యంతో కష్టపడి చదివి నేడు పోలీసు ఉద్యోగాలు సాధించడంతో వారిని తోటి యువకులు గ్రామ పెద్దలు అభినందించి సంబరాలు జరుపుకున్నారు.

నియోజకవర్గంలో 16 కోట్ల రూపాయలు పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - పోలాకి : రాష్ట్రంలో నిరుపేదలు, వృద్ధులు మరియు వితంతువులు ఎదుర్కొంటున్న కష్టాలను తొలగించేందుకు టీడీపీ హయాంలోనే స్వర్గీయ నందమూరి తారక రామారావు తొలిసారిగా పింఛన్లు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి స్పష్టం చేశారు. మబగాం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడు రూ.30 తో ప్రారంభమైన పింఛన్లను నేడు రూ.4,000 వరకు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని అన్నారు. నిరుపేదలకు భరోసా కల్పించేలా టీడీపీ గతంలో చట్టాలను, పథకాలను రూపొందించిందని చెప్పారు. ఈ నెల నుంచి నరసన్నపేట నియోజకవర్గంలో కొత్తగా 678 మందికి పింఛన్లు మంజూరయ్యాయని, ఇందుకోసం నెలవారీగా రూ.27,12,000 రూపాయలు కేటాయించబడినట్లు తెలిపారు. అదేవిధంగా, మొత్తం నియోజకవర్గం పరిధిలో 38,169 మందికి రూ.16 కోట్లు 1 లక్ష రూపాయలు పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ కోయిలాడ వెంకటేష్ ఇంచార్జి ఎంపిడిఓ సూర్య ప్రకాష్ మరియు కాయ రవి ధర్మాన అమ్మన్నాయుడు నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల సామాజిక భద్రతే కూటమి లక్ష్యం

నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బగ్గు అర్చన

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్రంలోని పేద ప్రజల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్, బగ్గు అర్చన అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని కొత్తపోల వలస, లుకులాం పంచాయితీల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కొత్తగా మంజూరైన వితంతు పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు అందచేశారు. అనంతనం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు అర్హతను బట్టి రూ.15వేలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నారని తెలిపారు. అలాగే ఎన్డీయే కూటమి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నారని, ఇంటింటికీ వెళ్ళి, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పిఏసియస్ అధ్యక్షులు, ఈశా అప్పారావు, టిడిపి నాయకులు, అడపా చంద్రశేఖర్, పట్టా ప్రభాకరరావు, నాగేన సూరన్నాయుడు, మానికల సూర్యనారాయణ, దుల్ల ఆనందరావు, కెవిఎల్ ప్రసాద్, గండేటి నాగభూషణ్ సేనాపతి కృష్ణారావు, గొండు సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

గొర్రె బంధ సంతోష్ మాత ఆలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం గొర్రె బంధ గ్రామంలో కొలువైయున్న శ్రీ సంతోషమాత ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం ప్రత్యేక పూజలు వ్రతాలు జరిగాయి. ఆలయ అర్చకులు సారవకోట సోమేశ్వరరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. అనేక ప్రాంతాల నుండి మహిళలు శుక్రవారం తెల్లవారి నుండి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కలశ పూజ ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజ కార్యక్రమాలు అనంతరం అమ్మ ఆశీస్సులు అందుకున్నారు.

కొత్త పింఛన్ డబ్బులు ఎవరి జేబుల్లోకి : వైసీపీ సమన్వయకర్త డాక్టర్ చింతాడ

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస నియోజకవర్గంలో ఆగస్టు నెల కొత్తగా మంజూరైన పింఛన్లు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయంటూ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ప్రశ్నించారు. శుక్రవారం నియోజకవర్గ వైఎ స్సార్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావే శంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన నుండి ఈరోజు వరకు అర్హులైన వారికి ఎటువంటి పింఛన్లు ఇవ్వకుండా, నేడు పింఛన్ దారుడైన భర్త మరణించిన వారికి మాత్ర మే ఈ నెల మంజూరైన పింఛన్లు కు సంబంధించిన వారితో బయోమెట్రిక్ వేయించి వారికి డబ్బులు ఇవ్వ లేదని పలువురు తమ దృష్టికి తీసుకువచ్చారని అయితే ఈ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయంటూ చింతాడ రవికుమార్ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చి పద్నాలుగు నెలలైనా ఇంతవరకూ ఏ ఒక్క పింఛన్ ఇవ్వకుండా ఇప్పుడు భర్త మరణించిన సంద ర్భంలో అతను పింఛన్ తీసుకున్న వారైతే ఆ పింఛన్ 14 నెలల తరువాత ఇప్పుడు వారి భార్యకు ఇవ్వడం అనేది ఏదో కొత్తగా వారికి పింఛన్లు ఇస్తున్నట్లు ఆర్భా టాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎట్టకేలకు శుక్ర వారం వారికి ఇవ్వాల్సిన పింఛన్ డబ్బులు ఇవ్వకుం డా వారిని అయోమయానికి గురిచేయడం హేతుబ ద్ధమైన చర్య కాదన్నారు. బయోమెట్రిక్ వేసినప్పటికీ డబ్బులు తీసుకోని వారంతా ఆందోళన చెందుతున్నా రని వివరించారు, జూలై 14వ తేదీన భర్త చనిపోయిన మహిళకు వితంతు పింఛన్ ను మంజూరు చేశారు. అందుకు సంబంధించి ప్రభుత్వం జీవో విడుదల చేసిన తర్వాత బూర్జ మండలంలో 121 మంది లబ్ధిదారు లను ఎంపిక చేశారు. వీరిద్వారా బయోమెట్రిక్ వేయిం చుకొని వారికి పింఛన్ డబ్బులు ఇవ్వకపోవడం ఉదా హరణగా చెప్పవచ్చు. తక్షణమే వారి డబ్బులు వారికి ఇవ్వాలని లేనిచో ఆ డబ్బులు ఎవరి జేబుల్లో ఉన్నా.. రేపు చట్టం ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుం దని రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మూడడ్ల రమణ, గురుగు బెల్లి క్రిష్ణ,బాల సుందరం, అన్నెపు క్రిష్ణ పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర - రణస్థలం : మండలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో జలజీవన్ మిషన్ కార్యక్రమ అమలులో పురోగతిపై ఎమ్మెల్యే నడుకు దిటి ఈశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఎచ్చెర్ల నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఇంటికీ తాగునీరు సరఫరా లక్ష్యంగా చేపట్టిన ఈ కార్య క్రమంపై పని ప్రగతిని సమీక్షిస్తూ, పనుల నాణ్యతపై అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆలస్యం లేకుండా వేగంగా పనులు పూర్తి చేయా లని సూచించారు. డీఈ దుర్యో ధన రావు, నాలుగు మండలాలు జెఈ లు, ముప్పిడి సురేష్, కుమారాపు రవికుమార్ పాల్గొన్నారు.

హోంగార్డు నుంచి కానిస్టేబుల్‌గా ఎంపిక

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ధర్మవరం గ్రామానికి చెందిన గుడాల చిన్నారావు కానిస్టేబుల్ (సివిల్)గా ఎంపికయ్యాడు. ఈయన 95 మార్కులు సాధించి హెూంగార్డు కోటాలో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. 2017లో హెూం గార్డుగా ఎంపికైన చిన్నారావు. ఆ తర్వాత గీతం యూనివర్సిటీ నుంచి దూరవిద్యలో బీఏ డిగ్రీ పూర్తిచేశాడు. పదోతరగతి పరీక్షల్లో మూడ సార్లు ఫెయిలైనప్పటికీ, నిరాశ, నిస్పృహకు గురికాకుండా స్వయంకృషితో ఇంటర్మీడియట్‌ను ఆ తర్వాత డిగ్రీని పూర్తిచేశాడు. రాతపరీక్షకు 20 రోజులు ముందు చిన్నారావు తండ్రి రాముడు అనారోగ్యంతో మృతిచెందగా, దుఃఖాన్ని దిగమింగుకుని రాతపరీక్షకు హాజరై విజయం సాధించాడు. ఈయన అన్నయ్య రాజారావు చింతలవలసలోని ఏపీఎస్పీ 5వ బెటాలియన్లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు.

సారవకోట మండలంలో బాబు ష్యూరిటి - మోసం గ్యారంటీ

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం వెంకటాపురం అంగూరు శివరాంపురం కేలవలస పద్మాపురం వివిధ గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం బాబు ష్యూరిటీ - మోషం గ్యారంటీ కార్యక్రమం వైయస్సార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. పార్టీ ఇచ్చిన కరపత్రాలను ఇంటింటా వెళ్లి పంపిణీ చేసి బాబు ఈ ప్రభుత్వం చేసిన మోసాలను వివరించారు. నక్క తులసీదాస్ శ్యామలరావు, బాడాన కృష్ణారావు, పలువురు ఎంపీటీసీలు సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు,

మందస ఐసీడీఎస్ పీఓగా అరుణ

విశాలాంధ్ర - మందస : హంగస ఐసిడిఎస్ పిఓగా పెద్దింటి అరుణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో కొమరాడలో ఉప నిర్వాహకరాలిగా పని చేసిన ఆమె పదో న్నతిపై వచ్చారు. గతంలో పని చేసిన వసుంధర దేవి బదిలీపై వెళ్ళగా తాత్కాలిక బాధ్యత నిర్వహించిన రాధా మాధవిని ప్రభుత్వం బాపట్లకు పంపింది. ఇంతకాలం అధికారిణి లేకపోవడంతో వ్యవస్థ సక్రమంగా నడవలేదని ఆరోపణలు రావడంతో పూర్తిస్థాయి బాధ్యతతో అరుణను ప్రభుత్వం నియమించింది.

స్టడీ అవర్స్ వలన విద్యార్థులకు మరింత విజ్ఞానం

విశాలాంధ్ర - జలుమూరు : హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల అనంతరం ప్రత్యేక స్టడీ అవర్స్ ఏర్పాటు చేస్తున్నందుకు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు అన్నారు. జలుమూరు మండలం చల్లవానిపేట జిల్లా పరిషత్ హైస్కూల్ స్టడీ అవర్స్ ను శుక్రవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ ప్రత్యేక తరగతుల వలన విద్యార్థులకు మరింత విజ్ఞానం పెరిగే

ఆయనతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు మరింత కృషితో ఈ స్టడీ అవర్స్ మెరుగు పరచాలని సూచించారు

ధరకు మించి అమ్మితే చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - టెక్కలి : ఎరువుల దుకాణాలలో ధరకు మించి అమ్మితే చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ బి సత్యం హెచ్చరించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎరువుల దుకాణాలలో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నత్రజని, భాస్వరం వంటి పోషకాలను అందించే ఎరువులైన యూరియా మరియు డిఏపి అధిక ధరలకు వర్తకులు రైతులుకు విక్రయిస్తున్నారని వార్తలు వచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం దుకాణాలలో ఉన్న బిల్లు పుస్తకాలు, నిల్వ రిజిస్టర్లు తనిఖీ చేశారు. గోడాములలో ఉన్న ఎరువుల బస్తాలను పరిశీలించారు. గరిష్ట చిల్లర ధరకి మించి అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులు జారీ చేశారు. లైసెన్సు రద్దు వంటి తీవ్రమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సహాయ వ్యవసాయ సంచాలకులు కే జగన్మోహన్ రావు, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొనున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జలుమూరు : శనివారం ఉదయం 11 గంటలకు జలుమూరు మండలం లింగాలవలస గ్రామంలో జరిగే అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పాల్గొంటారని తెల్లవానిపేట సహకార సంఘ చైర్మన్ దుంగ స్వామి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నేతలు రైతులు పాల్గొనాలని కోరారు .సారవకోట మండలం బుడితి గ్రామంలో శనివారం ఉదయం 11:30 ప్రాంతంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రమణమూర్తి పాల్గొనున్నారని మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ తెలిపారు.

విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలి : ఎస్ఐ కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర - మందస : విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకోవాలని మందస ఎస్.ఐ కె.కృష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం, మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలన్నారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు. చక్కగా విద్యను అభ్యసించి తల్లితండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 10వ తేదీన శ్రీ షిర్డీసాయి 17వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక కలివరపుపేట వీధిలో ఉన్న శ్రీ షిర్డీసాయి బాబా మందిరంలో శ్రీ షిర్డీసాయి బాబా 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడునని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలియచేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 17వ తేదీ ఆదివారం ఉదయం 5.30గంటలకు కాకడ హారతి, 6గంటలకు శ్రీ సాయినాధునికి పాలు. పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, అలంకరణ నిర్వహిస్తామన్నారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు నారాయణసేవ(అన్నసమారాధన) జరుగుతుందని, సాయంత్రం 6గంటలకు సంధ్యా హారతి, అనంతరం సాయి భక్తి గీతాలు ఆలపిస్తారని అన్నారు. రాత్రి 8గంటలకు శేజ్ హారతితో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి బాబా ఆలయం కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రాంగణం నియామకాల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఆర్జీయూకేటీ పరిధిలోని శ్రీకాకుళం ట్రిపుల్ క్యాంపస్లో జరిగిన ప్రాంగణం నియామకాల్లో ఏడుగురు విద్యార్థులు ఎం పికయ్యారు. గ్రిడ్లెక్స్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ (హైదరాబాద్) సంస్థ నిర్వహించిన ఈ ఎంపికల్లో సీఎస్ఈ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైనవారికి ఇంటర్న్షిప్లో నెలకు రూ.20 వేలు, అనంతరం వార్షిక ప్యాకేజీ కింద రూ.8 లక్షలు ఇవ్వనున్నారు. ఎంపికైన విద్యార్థులకు శుక్రవారం క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ, ఏవో డాక్టర్ ముని రామకృష్ణలు నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ జి.రవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : అర్హులందరికీ సామాజిక పింఛన్లు అందజేస్తున్నామని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలం కశాలపురంలో కొత్తగా మంజూరైన పింఛన్లను ఆయన శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా పథకాలు మంజూరుచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు బెందు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో పారదర్శకంగా ఉండాలి : మున్సిపల్ కమిషనర్ రవి

విశాలాంధ్ర - ఆమదాలవలస : పెన్షన్ల పంపిణీలో మున్సిపల్ సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని మునిసిపల్ కమిషనర్ తమ్మినేని రవి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో శుక్రవారం 16వ వార్డు వరదా వారి క్వార్టర్స్ లో పింఛ న్ పంపిణీ పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాలతో నిర్దేశిత సమయములో లబ్ధిదారులకు అందించాల న్నారు. బయోమెట్రిక్ విధానాన్ని పరిశీలించి అందించే విధానం కార్యదర్శిగా ఉండాలన్నారు. లబ్ధిదారుల ఇంటి ముందుకెళ్లి పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

సారవకోట సీడీపీఓగా వంశీ ప్రియ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట సమగ్ర శిశు అభివృద్ధి సేవా సంస్థ ప్రాజెక్ట్ అధికారిగా సిహెచ్ వంశీ ప్రియ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో అనకాపల్లిలో పనిచేస్తూ పదోన్నతి పై వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇక్కడ పనిచేసిన సారవకోట అనురాధ నరసన్నపేట పిఓగా బాధ్యతలు చేపట్టారు. సారవకోట ప్రాజెక్టు పరిధిలో జలుమూరు సారవకోట మండలాలకు చెందిన సుమారు వందలాది అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి వాటిని అభివృద్ధి వైపు నడిపిస్తానని ఆమె స్పష్టం చేశారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం బూరగాం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బయాలజీ, ఫిజిక్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల స్టడీ మెటీరియల్‌ను అందించారు. రాబోవు పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఇప్పటి నుంచి క్రమబద్ధంగా సిద్ధం కావాలని ఉపాధ్యాయులు సూచించారు. ప్రధానోపాధ్యాయులు ముప్పన సోమేశ్వరరావు కష్టపడి మంచి ఫలితాలు సాధిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోజారాణి, ధర్మారావు, శాంతారావు, నిరంజన్, చలపతిరావు, వెంకటరమణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బుషాభద్రలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం బుషాభద్ర గ్రామంలో మండల వైసీపీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు ఆధ్వర్యంలో శుక్రవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు మేనిఫేస్టోను కార్యక్రమంలో ప్రజలకు గుర్తు చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ బదకల మోహనరావు, సర్పంచ్ బదకల విశ్వనాథం, బదకల సతీష్, బుద్దాన శ్రీకృష్ణ, హరిశ్చంద్ర, మద్దిల భాస్కరరావు, మాధవరావు, రాజేశ్వరరావు, పాపారావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన వైసీపీ

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : ఈ మండలం పెద్దకొజ్జిరియా గ్రామంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అధ్యక్షతన శుక్రవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు తొలి ఏడాది పూర్తిగా ఎగ్గొట్టి రెండవ ఏడాది అరకొరగా అమలు చేస్తున్నారని విమర్శించారు. సర్పంచ్ పొందల ఢిల్లీరావు, వైసీపీ కార్యదర్శి లజపతిరాయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి, దుర్గాశి ధర్మారావు, మద్దు వెంకటరావు, పలికల జయరాం, బెందాళం శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంలో శ్రావణ రెండో శక్రవారం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - జలుమూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో కొలువైయున్న శ్రీ వారాహి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం ప్రత్యేక కుంకుమ పూజలు జరిగాయి. తెల్లవారుజాము నుండి అనేక ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు ఈ పూజలో పాల్గొన్నారు. శ్రావణ మాస విశిష్టత కుంకుమ పూజల వలన కలుగు ఉపయోగాలు అర్చకులు భక్తులకు తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో శ్రీముఖలింగంతో పాటు అచ్యుతాపురం, నగర కటకం, కరకవలస పలు గ్రామాల నుండి మహిళలు పాల్గొన్నారు.